ప్రజల కోసమే ప్రజాపాలన సభలు

• అదనపు కలెక్టర్ రాంబాబు • రెండోరోజూ దరఖాస్తులు స్వీకరించిన అధికారులు

చండ్రుగొండ: పోకలగూడెం సభలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

ఇల్లెందు రూరల్ : దరఖాస్తులను పరిశీలిస్తున్న నోడల్ అధికారి రఘునందర్‌రావు

చుంచుపల్లి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ బదావత్ శాంతి

పాల్వంచరూరల్ : బసవతారక కాలనీ పంచాయతీలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ నాగరాజు

పర్ణశాల: చింతగుప్ప గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ

చండ్రుగొండ, డిసెంబర్ 29: ప్రజల కోసమే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని పోకలగూడెం, మద్దుకూరు, రావికంపాడు గ్రామసభల్లో ఆయన లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రతి దరఖాస్తుకు రశీదును ఇవ్వాలన్నారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు లేకపోయిన దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు అప్‌డేషన్ పేరుతో మీసేవా కేంద్రాలకు జనం వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. పాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరు ఉన్నంత మాత్రాన ఏమీ కాదన్నారు. దరఖాస్తులు ఇంటింటికి వచ్చి అధికారులే పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి, తహసీల్దార్ సాజియా సుల్తానా, ఎంపీడీవో రేవతి, ఎంపీటీసీ దారా బాబు, సర్పంచ్‌లు ఇస్లావత్ నిరోషా, పద్దం వినోద్, బానోత్ రన్య పాల్గొన్నారు.

గ్రామసభను పరిశీలించిన అదనపు కలెక్టర్

టేకులపల్లి, డిసెంబర్ 29: మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తు నింపేందుకు ఏమైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్‌లో కానీ మహిళ సంఘాలు, అంగన్‌వాడీ సిబ్బంది సేవలను పొందాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, సీడీపీవో తార, సర్పంచ్ సురేందర్, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఉప సర్పంచ్ చేతుల భద్రయ్య, వెటర్నరి డాక్టర్ సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, డిసెంబర్ 29: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు చేర్చే విధంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శుక్రవారం మండలంలోని కుంటల్ల, బిల్లుడుతండా, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామ పంచాయతీల్లో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మోక్కాళ్ల రమాదేవి, అజ్మీర గలక, మాలోత్ సురేందర్, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఎంపీటీసీ భూక్యా శంకర్, ఊకే రామకృష్ణ, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో కే వీరబాబు, ఏఈ నవీన్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలి

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 29: రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు సూచించారు. శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన మాట్లాడారు. అధికారులు సభల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎంఆర్‌వో ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ మనోహర్, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేశ్‌చంద్ పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్‌లో..

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 29: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి ఎం రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని సీఎస్‌పీ బస్తి గ్రామ పంచాయతీలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ పక్రియను ఆయన పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియ ఆధారంగా నివేదికలు అందచేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కార్తీక్, జిల్లా ప్రత్యేక అధికారి మరియన్న, తహసీల్దార్ కోట రవికుమార్, ఎంపీడీవో బాలరాజు, డివిజనల్ అధికారి రాజీవ్ కుమార్, ఎంపీవో చిరంజీవి పాల్గొన్నారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి, డిసెంబర్ 29: ప్రజాపాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బదావత్ శాంతి సూచించారు. మండలంలోని బాబూక్యాంప్, ధన్బాద్ పంచాయతీల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభల్లో ఆమె మాట్లాడారు. సభల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో మంగమ్మ, సీఐ పెద్దన్నకుమార్, సర్పంచ్‌లు బాబూరావు, రాందాస్, ఏఈ నాగేందర్, ఎస్సై ప్రవీణ్ పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్ పరిధిలో..

పాల్వంచ రూరల్, డిసెంబర్ 29: ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా శుక్రవారం మండలంలోని బసవతారక కాలనీవాసుల నుంచి 336 దరఖాస్తులు, ఇల్లెందులపాడు తండా నుంచి 188, రేగులగూడెం నుంచి 208, బండ్రిగొండ నుంచి 228, దంతెలబోర ఎస్సీ కాలనీ నుంచి 251.. ఇలా అధికారులు మొత్తంగా 1,211 దరఖాస్తులను స్వీకరించారు.

కొత్తగూడెంలో..

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 29: కొత్తగూడెం పట్టణంలోని 1, 5, 9, 13, 17, 21, 25, 29, 33 వార్డుల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అధికారులు ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి వార్డుకు ఒక టీం లీడర్‌తో పాటు ఆరుగురు సిబ్బంది బాధ్యతలు నిర్వర్తించారు. మున్సిపల్ కమిషనర్ జి.రఘు, తహసీల్దార్ దిడ్డి పుల్లయ్య, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రక్రియను పరిశీలించారు.

జిరాక్స్ సెంటర్లపై నిఘా

సారపాక, డిసెంబర్ 29: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామసభలకు సంబంధించి దరఖాస్తులుదారులు ధ్రువపత్రాల కోసం జిరాక్స్ కోసం వస్తే జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తిరుమలాచారి శుక్రవారం ఒక ప్రకటనలో నిర్వాహకులను హెచ్చరించారు. ప్రజాపాలన దరఖాస్తులు ప్రభుత్వమే గ్రామసభ ముందురోజు ప్రజలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.

టేకులపల్లి : దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కోరం

ములకలపల్లి: మాధారం గ్రామసభలో దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

పినపాక: బయ్యారంలో దరఖాస్తులు సమర్పించేందుకు క్యూలో ఉన్న మహిళలు

అశ్వారావుపేట టౌన్: అల్లిగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ, వైస్‌ఎంపీపీ

కరకగూడెం: సమత్‌మోతేలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నేడు మణుగూరుకు డిప్యూటీ సీఎం రాక

హెలీప్యాడ్ పనులు పరిశీలిస్తున్న ఆర్డీవో, మణుగూరు డీఎస్పీ

మణుగూరుటౌన్, డిసెంబర్ 29: రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శనివారం మణుగూరులో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న హెలీప్యాడ్ పనులను ఆర్డీవో మంగీలాల్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, సీఐ రమాకాంత్ పరిశీలించారు.

ఎమ్మెల్యే కూనంనేనికి సన్మానం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 29: జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును పీఆర్‌టీయూ జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బానోత్ రవి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 29: రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాల్లో 2024-25లో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు గురుకులాల రాష్ట్ర కార్యదర్శి నికోలస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుకు వచ్చే నెల 6 వరకు గడువు ఉందన్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

నేటి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 29: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం జిల్లాకేంద్రంలోని జిల్లాకోర్టులో జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని పేర్కొన్నారు.

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

అమ్మవారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

పాల్వంచ రూరల్, డిసెంబర్ 29: మండలంలోని కె.పి.జగన్నాథపురం పెద్దమ్మతల్లి ఆలయంలోని అమ్మవారికి శుక్రవారం అర్చకులు పంచామృతాభిషేకం చేశారు. ఆలయం ఎదురుగా ఉన్న అమ్మవారి జన్మస్థలం వద్ద పసుపు, కుంకుమ, గాజులు, ఒడి బియ్యం సమర్పించారు. పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం వంటి పూజలు చేపట్టారు.

పాల్వంచ రూరల్ ఎస్సైగా శ్రీనివాస్

పాల్వంచ రూరల్, డిసెంబర్ 29: పాల్వంచ రూరల్ ఎస్సైగా బి.శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. పాల్వంచ రూరల్ ఎస్సై కార్తీక్‌ని ఎస్పీ కార్యాలయానికి ఎటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఐఎన్‌టీయూసీని గెలిపించినందుకు ధన్యవాదాలు

రామవరం, డిసెంబర్ 29: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొత్తగూడెం ఏరియాలో ఐఎన్‌టీయూసీని గెలిపించిన కార్మికులకు ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజ్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఆయన పీవీకే 5 ఇంక్లైన్, ఏరియా వర్క్‌షాప్, ఆర్సీహెచ్‌పీ, జీఎం కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట నాయకులు ఆల్బర్ట్, రాజేశ్వరరావు, అశోక్, భిక్షపతి, ఐమన్స్, విశ్వేశ్వరరావు, సైమన్, వై.శంకర్, సాగర్, కాల్వ నాగభూషణం, మానసవీణ పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

పాల్వంచ రూరల్, డిసెంబర్ 29: అనారోగ్య సమస్యలకు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్లారంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఈసం ప్రభాకర్ (46) మూడేళ్ల నుంచి టీబీతో బాధపడుతున్నాడు. తనకు బతకాలని లేదని సోదరుడు రవీందర్‌తో తరచూగా అనేవాడు. ఈ క్రమంలో గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభాకర్‌ను కొత్తగూడెంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి సోదరుడు రవీందర్ ఫిర్యాదు మేరకు పాల్వంచ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'గాంధీజీ విగ్రహ ధ్వంసం బాధాకరం'

మణుగూరుటౌన్, డిసెంబర్ 29: మండలంలోని శివలింగాపురం ప్రభుత్వ పాఠశాల, బండారుగూడెం ప్రాథమిక పాఠశాల, వాసవీనగర్‌లో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాలను కొందరు గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం బాధాకరమని మణుగూరు మండల వాసవీక్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రతినిధులు అన్నారు. ఈ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసి దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం గాంధీజీ విగ్రహాన్ని పాలతో కడిగి శుభ్రపరిచారు. ప్రతినిధులు పాల్గొన్నారు.

అండర్-17 క్రికెట్‌లో భాగ్యశ్రీ ఎంపిక

భద్రాచలం, డిసెంబర్ 29: రాష్ట్ర ఎస్‌జీఎఫ్ ఉమెన్స్ అండర్ -17 క్రికెట్ పోటీలకు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న భాగ్యశ్రీ ఎంపికైంది. ఎంపికైంది. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరక్టర్ మాగంటి రమేశ్ బాబు కళాశాల ఆవరణలో శుక్రవారం భాగ్యశ్రీని అభినందించి జ్ఞాపికను అందజేసి మాట్లాడారు. భాగ్యశ్రీని క్రికెట్‌లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో భాగ్యశ్రీ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయకుడిని కాదు ... ప్రజా సేవకుడిని

అభివృద్ధి.. సంక్షేమం నాకు రెండు కళ్లు

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట, డిసెంబర్ 29: తాను రాజకీయ నాయకుడిని కాదని, ప్రజా సేవకుడినని నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఎమ్మెల్యే దంపతులు గృహ ప్రవేశం చేశారు. సర్వమత ప్రార్థనలు, పూజలు చేసి విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రజలకు సేవ చేస్తానన్నారు. నాపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ కృతజ్ఞతాభావంతో ఉంటానని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం కోసం గుమ్మడవల్లి, వినాయకపురం, పట్వారీగూడెంతో పాటు ఇతర మండల కేంద్రాల్లో 24 గంటల వైద్య సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సొంతంగా నిధిని ఏర్పాటు చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు అవుతాయని తెలిపారు. అనంతరం దమ్మపేట మండలం మల్కారం, అశ్వారావుపేట మండలం వినాయకపురం, కొత్తమామిళ్ళవారిగూడెం గ్రామాలకు చెందిన చల్లా శ్రీనివాస్, విజయ, సీతమ్మలకు సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ పత్రాలను అందించారు. పట్టణానికి చెందిన ముబారక్ బాబా ఇంటికి వెళ్ళి ఆయన తల్లి ఫాతీమా బేగంను, డ్రైవర్స్ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ సర్దార్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సర్దార్ తండ్రి లాల్ సాహెబ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ విజయోత్సవ సంబురాలు

మణుగూరుటౌన్, డిసెంబర్ 29: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ కార్మిక సంఘం విజయోత్సవ సంబురాలను నిర్వహించారు. శుక్రవారం సింగరేణి గనుల వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఆ సంఘం బ్రాంచి సెక్రటరీ వై రాంగోపాల్ మాట్లాడుతూ.. సింగరేణిలో ఏఐటీయూసీ గెలుపుకు కృషిచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ ఎం రామనర్సయ్య, నాయకులు మేకల ఈశ్వర్, జీ పుల్లారావు, ఆవుల నాగరాజు, నంబూరు శ్రీనివాసరావు, సురేందర్, కోడిరెక్కల శ్రీనివాస్, బండారి రవికుమార్, గుంపెన శ్రీనివాస్, యోహాన్, పాపారావు, గణపతి, శరత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎమ్మెల్యే కోరం దంపతులకు సన్మానం

ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

టేకులపల్లి, డిసెంబర్ 29: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లక్ష్మి దంపతులకు శుక్రవారం కోరం స్వగృహంలో పీఆర్‌టీయూ జిల్లా సంక్షేమ సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి ఉపాధ్యాయ పదోన్నతి, బదిలీలకు జీవో 317, సీపీఎస్ సమస్యల పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డీ వెంకటేశ్వరరావు, బీ రవి, తేజావత్ రవీందర్, గుగులోత్ మోతీలాల్, నిర్మల, రాజేశ్‌కన్న పాల్గొన్నారు.

మహిళలు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

మణుగూరుటౌన్, డిసెంబర్ 29: మహిళలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మహిళా సమాఖ్య మండల మహాసభలో ఆమె మాట్లాడారు. రాజకీయంగా చైతన్యవంతులైనప్పుడే మహిళలకు స్వేచ్ఛా, సమానత్వం అందినట్లేనన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్యాచారి, కావ్యరెడ్డి, జగ్గు విజయలక్ష్మి, సుజాత, సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, యడారి రమేశ్, కుటుంబరావు, మంగమ్మ, రేగల పద్మ, సమ్మక్క, నాగెళ్లి నిర్మల, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిషన్ నాయక్‌కు పలువురి నివాళి

కిషన్ నాయక్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ మంత్రులు

భద్రాచలం, డిసెంబర్ 29: మహబూబాబాద్ జిల్లా పెద్దతండాలో శుక్రవారం జరిగిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్న గుగులోత్ కిషన్‌నాయక్ దశదిన కర్మకు ఎంపీ మాలోత్ కవిత, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకరరావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హాజరయ్యారు. కిషన్ నాయక్ చిత్రపటానికి నివాళి అర్పించి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి రమేశ్ గౌడ్, ఎండీ నవాబ్ తదితరులున్నారు.

సబ్‌సెంటర్ సందర్శించిన వైబీఎస్‌వై రాష్ట్ర బృందం

బూర్గంపహాడ్, డిసెంబర్ 29: మండలంలోని మోరంపల్లిబంజర్ పీహెచ్‌సీ పరిధి నాగినేనిప్రోలు పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌ను శుక్రవారం వికిషిత్ భారత సంకల్పయాత్ర (వీబీఎస్‌వై) రాష్ట్ర బృందం సందర్శించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వైద్యసేవలు, టీబీ వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, బీపీ, షుగర్ రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. సబ్‌సెంటర్‌లో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు నిఖిల్ అగర్వాల్, కమిల్, జేవీ శ్రీనివాసరావు, జిల్లా పీవో ఎన్‌సీడీ మధువరన్, పీవోఎంసీహెచ్ చైతన్య, డీపీవో ఎం దుర్గ, ఎన్‌హెచ్‌పీఎం ఎం దుర్గ, పీహెచ్‌సీ వైద్యురాలు లక్ష్మీసాహితి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సుబ్బారావుపేటలో..

దుమ్ముగూడెం, డిసెంబర్ 29: మండలంలోని నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలోని సుబ్బారావుపేటలో శుక్రవారం వికసిత భారత సంకల్పయాత్ర(వీబీఎస్‌వై)లో భాగంగా వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో ఏబీహెచ్‌ఏ కార్డుల నమోదు, రక్తపరీక్షలు, సికిల్‌సెల్ పరీక్షలు, బీపీ, షుగర్, టీబీ పరీక్షలు చేసి రోగులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు వైద్యులు చైతన్య, మధుసూదన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సొసైటీ అధ్యక్షుడిగా సుంకరి

దుమ్ముగూడెం, డిసెంబర్ 29: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో నాయీబ్రాహ్మణ సొసైటీ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. బీసీ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా సుంకరి కన్నయ్య, కార్యదర్శిగా సుంకరి సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆమె నుంచి నియామకపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కరుణాకర్, ఉపాధ్యక్షుడు రామవరపు మధు, కమిటీ సభ్యులు పొడకలపల్లి శ్రీను, రమేశ్, వీరయ్య, రాము, శంకర్, దుర్గ, రమేశ్, నరేశ్ పాల్గొన్నారు.

రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ

రామయ్యకు కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, డిసెంబర్ 29: భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు అర్చకులు సర్వాంగ స్వర్ణ కవచాలను ధరింపజేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు,నిత్య హోమాలు, నిత్య బలిహరణం జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి, శాస్త్రోక్తంగా నిత్య కల్యాణాన్ని జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

'న్యూ ఇయర్ వేడుకల్లో శృతిమించొద్దు'

సారపాక, డిసెంబర్ 29 : నూతన సంవత్సర వేడుకల్లో శృతిమించొద్దని... పోలీసుశాఖ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని బూర్గంపహాడ్ ఎస్సై రాజ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్సై మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలను ప్రజలు, యువత ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. డిసెంబరు 31న సాయంత్రం నుంచి జనవరి 1వ తేదీ తెల్లవారుజాము వరకూ మండలవ్యాప్తంగా పోలీస్ పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, గస్తీలు ఉంటాయన్నారు. రాత్రి 12.30 గంటల తర్వాత ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలు మద్యం సేవించి నడిపినట్లయితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. న్యూ ఇయర్ పేరుతో ఎవరైనా పబ్లిక్, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసినా, పోలీసులతో వాగ్వాదానికి దిగిన